విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 28, అక్టోబరు -2024 4 పేజీలు

ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర-జలదంకి: ప్రతిభవంతులైన బలిజ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు నవంబరు 3న డాక్టర్ పోకల రవి ఆధ్వర్యంలో నెల్లూరు కాపు భవన్‌లో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ, మంత్రి సతీమణి పొంగురు రమాదేవి చేతుల మీదుగా ప్రతిభవంతులైన విద్యార్థి విద్యార్థినులకు పురస్కారాలు అందిస్తారని ఉదయగిరి నియోజకవర్గం జనసేన నాయకులు నిమ్మలపల్లి రామచైతన్య తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం కొరకు ఆదివారం ఉదయగిరి నియోజకవర్గం జలదంకి మండలం లో నిమ్మలపల్లి రామ చైతన్య ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులను పిలిచి మండలంలో ఉన్న కాపు విద్యార్థి విద్యార్థినులు 2023-24 సంవత్సరంలో 10 వ తరగతిలో 550 మార్కులు, ఇంటర్మీడియట్ లో 950 మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు తప్పక హాజరై 10000 నగదు, పురస్కారాలు అందుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాపు హెల్పింగ్ క్లబ్ ఫౌండర్ కమతం సుబ్బారావు గారు, బీస్ అధ్యక్షులు పి. ఎస్ అనిల్ కుమార్ గారు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట మురళి, మాధవ రావు, పసుపులేటి మాల్యాద్రి, నాగిశెట్టి మనోహర్, కొల్లు రమ, తిరుమల శెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మానసిక పరివర్తన, శారీర దారుఢ్యానికి పోటీలు దోహదం

కరాటే పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : కరాటే (జూ జిట్సు) పోటీలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ 5వ జూ జిట్సు చాంపియన్ షిప్ పోటీలు కావలి పట్టణంలోని ఒక కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలకే పరిమితం కాకుండా పిల్లల్ని ప్రోత్సహిస్తూ వాళ్ళను చైతన్య పరుస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. కొన్ని కొన్ని పోటీల వలన మానసిక పరివర్తన, శారీరక దారుఢ్యం పెరుగు తుందని అన్నారు. తనను తాను రక్షించుకోవడానికి కరాటే అని అన్నారు. ఎలాంటి ఆయుధం లేకుండా మనసును ఏకాగ్రతతో ఉంచి చేతినే ఆయుధంగా వాడటం ఈ కరాటే లక్షణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తటవర్తి రమేష్, తిరువీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి విషయంలో తల్లి,చెల్లికి జగన్ ద్రోహం

పండగలా టీడీపీ సభ్యత్వ నమోదులో సోమిరెడ్డి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆస్తి విషయంలో తల్లి,చెల్లికి జగన్ ద్రోహం చేస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. నెల్లూరు వేదాయపాళెంలోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. రూ.100తో టీడీపీ సాధారణ సభ్యత్వం పొందితే గౌరవంతో పాటు బీమాసౌకర్యంఆసక్తి కలిగిన వారులక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వం కూడా తీసుకోవచ్చు అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 21న సాగునీటి సంఘాల ఎన్నికలు జరగ బోతున్నాయి. ఆ వెంటనే డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీల ఎన్నికలు జరుగుతాయి ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు కూడా ఆరేడు నెలల్లో ఎన్నికలురాబోతున్నాయి వైసీపీ పాలనలో జరిగినన్ని నేరాలు ఘోరాలు చరిత్రలో జరగలేదు ప్రజలను బ్లాక్ మెయిలింగ్ చేసి జీవితకాలం వారికి బానిసలుగా బతకాలనే ఉద్దేశంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు దుర్మార్గమైన ఆయాక్టును కూటమి ప్రభుత్వం అది కారంలోకి రాగానే రద్దు చేసిందిఎవరూ కోరని రీసర్వేను వైసీపీ పాలనలో చేపట్టి రెవెన్యూ రికార్డులను తప్పుల తడకగా మార్చారు. ఆ తప్పులను సరిదిద్దడానికి మా ప్రభుత్వం ఊరూరా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోంది. ఐదేళ్లుగా పశు సంపదను కూడా వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది ఇప్పుడు మళ్లీ ఊరూరా పశు వైద్య శిబిరాలు నిర్వహించి మేకలు, గొర్రెలు, పొట్టేళ్లు తదితర పశువులకు వేలాది విలువైన మందులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. 90 శాతం సబ్సిడీపై గోకులాలు, మినీ గోకులాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని మా ప్రభుత్వం అమలు చేయబోతోంది. ఇరిగేషన్ లో చేపట్టబోతున్న ఓ అండ్ ఎం పనులను రైతులే పొంది పారదర్శకంగా చేయండి. ఓట్ల కోసం నోరు తెరిస్తే నా తల్లి, నా అక్క, నా చెల్లి, నా అవ్వ, నా తాత, నా అన్న, నా తమ్ముడు అంటూ జగన్మోహన్ రెడ్డి బీరాలు పలికాడు.ఇప్పుడు డబ్బుల కోసం సొంత తల్లి,చెల్లికే ద్రోహం చేస్తున్నాడని విమర్శించారు. సరస్వతీ పవర్ కంపెనీ ఆస్తులను 3 భాగాలు చేసి ఒక భాగం జగన్మోహన్ రెడ్డి, రెండో భాగం షర్మిలకు, మూడో బాగం బాధిత రైతులకు ఇచ్చి సెటిల్ చేసుకోవాలని జగన్మోహన్ రెడ్డికి చంద్రమోహన్ రెడ్డి సూచించారు.

విద్య, వైద్యరంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

జడ్పీ స్టాండింగ్ కమిటీలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

విశాలాంధ బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై.. విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలపై విద్యాశాఖ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్ఓ సిస్టం మెయింటెనెన్స్ బాధ్యత ప్రస్తుతం ఎవరు చూస్తున్నారు? జిల్లాలో మొత్తం ఎన్ని ఆర్ఓ సిస్టమ్స్ ఉన్నాయి? అందులో ప్రస్తుతం ఎన్ని రిపేర్‌లో ఉన్నాయనిఅధకార్లను ప్రశ్నించారు. విద్యార్థులకు ఇచ్చిన ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగిస్తున్నారా? మొత్తం జిల్లాలో విద్యార్థుల దగ్గర ఎన్ని ట్యాబులు ఉన్నాయి? అందులో ఏవైనా పాడు అయితే రిపేర్చేయిస్తున్నామా? రిపేర్ చేస్తుంటే ఎవరి ద్వారా చేయిస్తున్నాము? సుమారుగా ఎన్ని ట్యాబులు రిపేర్ లో ఉన్నట్లు మీ దృష్టికి వచ్చాయో తెలియ జేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకము ద్వారా నెల్లూరు జిల్లాలో ఎంత మంది విద్యార్థులకు

2

తాటిచెట్లపాలెం అభివృద్ధికి కేంద్రం నుండి రెండుకోట్లు - ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-బిట్రగుంట: కావలి నియోజక వర్గం బోగోలు మండలంలోని వీరప్రాంత గ్రామమైన తాటిచెట్ల పాలెం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రెండు కోట్లు మంజూరు చేసిందని ప్రకృతి వైపరీత్యాలతో గ్రామానికి సమీపంలోని తీరం కోతకు గురి కాకుండా గ్రామస్తుల అభ్యర్థన మేరకు రాతి గోడ నిర్మాణం చేపడుతామని కావలి శాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపాడు ఆదివారం తాటి చెట్ల పాలానికి వచ్చిన ఆయనకు మహిళలు దారిపొడుగున నీళ్ల చల్లి ముగ్గులు వేసి పూల వర్షంతో స్వాగతం పలికారు. జిల్లా అధికారులతో కలిసి కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ మీద నమ్మకంతో ఎలాంటి అభివృద్ధి చేపట్టని వైసీపీ నాయకులను గ్రామంలో నుండి తరిమి కొట్టిన గ్రామం తాటి చెట్ల పాలెం అని గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామం అభివృద్ధికి ఎంతైనా ఖర్చు చేస్తామన్నారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు కోట్లకు తన సొంత నిధులు మరికొంత జోడించి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు వెచ్చించడం జరుగు

2

చేనేత వస్త్రాలను, హస్తకళలలను అందరూ ప్రోత్సహించాలి

చేనేత వస్త్ర హస్తకళా ప్రదర్శన ప్రారంభోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పిలుపు

విశాలాంధ్ర - నెల్లూరు టౌన్ : చేనేత వస్త్రాలను, హస్తకళలలను అందరూ ప్రోత్సహించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కళాంజలి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో న్యూ క్రాఫ్ట్ ఇండియా క్రాఫ్ట్ బజార్‌ను కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల ఓపెన్ గ్రౌండ్లో చేనేత వస్త్ర హస్తకళా ప్రదర్శన మరియు అమ్మకములను ఆదివారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత వస్త్రాలను, హస్తకళలలను అందరూ ప్రోత్సహించాలని, ఇది మన భారతీయ సాంప్రదాయని అన్నారు. ప్రాచీన సాంప్రదాన్ని ప్రోత్సహించక పోతే ఇవి అంతరించి పోతాయని, ప్రతి భారతీయుడు చేనేత వస్త్రాలను, హస్తకళలను ప్రోత్సహించాలని కోరారు. అనంతరం నిర్వహకులు ఎమ్.శ్రీనివాస్, శాంతి ప్రసన్నలు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో చేనేత వస్త్రములు అయిన కలంకారి, లక్నో చికెన్వర్కు, జైపూర్ బెడ్షీట్స్, వరంగల్ టవల్స్, కాశ్మీరీ టాప్స్ బెంగాలీకాటన్ చీరలు, భాగల్పూరీ ఫ్యాన్సీ శారీస్, తమిళనాడు బెడ్షీట్స్, అస్సాం ఫ్యాన్సీ శారీస్ మొదలగునవి ఉన్నాయన్నారు. అలాగే హస్తకళలు అయినటువంటి ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలు, హైదరాబాద్ ముత్యాలు, జైపూర్ చెప్పులు, సారంగపూర్ చెక్కలు వస్తువులు, లెదర్ బ్యాగులు, ఇమిటేషన్జ్యూ యలరీ ఇంకా మరెన్నో ఈప్రదర్శనలో ప్రత్యేక డిస్కౌంట్లతో ప్రత్యేక ఆఫర్లతో ప్రజా సౌకర్యార్థం ఏర్పాటు చేశామన్నారు. గృహోపకరణాల కోసం పింగాణీవస్తువులు ప్రత్యేక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేసి అతి తక్కువ ధరలకే అందుబాటు ఉన్నా యన్నారు. నెల్లూరు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని మా ఈ ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రదర్శన డిసెంబరు 10 వరకు కొనసాగుతుందని తెలిపారు.

విద్య, వైద్యరంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

భోజన వసతిఏర్పాటుచేయుచున్నారు.ప్రస్తుతం ఎంతమంది విద్యార్థులు పాఠశాలలో భోజనం చేస్తున్నారనిఅడిగారు 2024 -25 విద్యా సంవత్సరానికి హైస్కూల్‌లో స్కూల్ వారీగా, గ్రూప్ వారీగా ఎంతమంది విద్యార్థులు జాయిన్ అయి ఉన్నారు.జిల్లాలో కొన్ని చోట్ల ఏంఈ ఓ ఆఫీసులలోఉపాధ్యాయులచేత ఇప్పటికి జీతాల బిల్లుల పనులు చేయిస్తున్నారు. వెంటనే డిఈ ఓ దీనిపై తగు ఉత్తర్వులు తీసుకొని.ఏం ఈ ఓ ఆఫీస్ వారే ఆపని చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.విద్యాకానుక ద్వారా సెమిస్టరు 2,పాఠ్య పుస్తకాలను పిల్లలు అందరకీ అన్ని టైటిల్స్ అందించారా? ఒకవేళ అందించక పోతే ఏ ఎన్ని షార్టెజ్ ఉన్నాయి? వీటిని అందజేసే అవకాశం ఉందో లేదో తెలుపగలరు.ఇఫ్ఫ్ ప్యానల్ బోర్డులు జిల్లాలో మొత్తం ఎన్ని ఉన్నాయి,.? అందులో వినియోగంలో ఎన్ని ఉన్నాయి. రిపేర్ లో ఎన్ని ఉన్నాయి. రిపేర్ లు వస్తే చేయించడం లేదు అని తెలిసింది.దీనికి కారణం తెలియజేయాలని కోరారు.నాడు నేడు కింద ప్రారంభించినా, పూర్తయిన తరగతి గదులకు తలుపులు, కిటికీలు పాఠశాలలకు వచ్చి ఉన్నప్పటికీ వాటిని బిగించక పక్కన నిరూపయోగంగా పెట్టేసారు. కారణం ఏమిటి తెలియజేయాలని కోరారు.

కేంద్రం నుండి రెండుకోట్లు - ఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమావళి ప్రకారం మౌలిక వసతుల కల్పనకు 70 శాతం మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగు పరిచేందుకు 30% ఖర్చు చేయవలసి ఉందన్నారు గత తెలుగుదేశం పార్టీ హయాంలో సిపిఎస్ స్కీం కింద తాగునీటి అవసరాలకు 34 కోట్లు మంజూరు చేసిందని ఆ పసకాన్ని కొనసాగించి తాటి చెట్ల పాలెం వరకు మంచినీటి సరఫరా చేస్తామన్నారు గ్రామంలో సోలార్ పవర్ లైట్లు తాగునీటికి అర్హులైన వారందరికీ పక్కా గృహాలు ప్రకృతి వైపరీ త్యాలకు వినియోగించే స్పీడు బోటు విద్యుత్తు లైను ఆధునీ పై కార్యక్రమంలో కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు ఏ పి ఈ డబ్ల్యూ ఐ డి సి ఈ ఈ రమణ డి ఈ సుబ్బారావు ఏ ఈ శ్రావణ్ కుమార్ బీసీ కెనాల్ డీఈ విజయభాస్కర్ రెడ్డి ఫిషర్మేన్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పాలిసెట్టి జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు రాజకుమార్ చౌదరి టిడిపి మండల కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు మాజీ సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు స్థానిక నాయకులు నాగరాజ దాసు త్యాగరాజు శ్రీనివాసులు ప్రార్థన రావు బసవయ్య వెంక రెడ్డి ఆదిశేషయ్య బడుగు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్లపాలెంలో కోతకు గురైన సముద్రతీరాన్ని పరిశీలించిన శాసనసభ్యులు

విశాలాంధ్ర -కావలి రూరల్:బోగోలు మండలం తాటిచెట్లపాలెంలో కోతకు గురైన సముద్ర తీరాన్ని ఆదివారం కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి, ఆర్డీవో వంశీకృష్ణ, ఫిషరీస్ జేడీ నాగేశ్వరరావు లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు కోట్లతో తీరం కోతకు గురికాకుండా ప్రొటక్షన్ వాల్ నిర్మాణాభివృద్ధి పనులకు చర్యలు చేపడతామని మత్స్యకారులకు హామీ ఇచ్చారు.

నేడు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : పోలీసు అమరవీరుల వారోత్స వాల్లో భాగంగా నేడు ఈనెల 28న సోమవారం ఉదయం 9 గంటలకు కందుకూరు పట్టణంలోని పామూరు బస్టాండ్ సమీపాన గల శ్రీ వెంగ మాంబ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కావున కందుకూరు పట్టణంలోని ప్రజలు, యువకులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరడమైనది. రక్తం ఇవ్వదలచిన వారు ముందుగా మీ సమాచారాన్ని తెలపాల్సిందిగా మనవి పట్టణ ఎస్ఐ వి.సాంబశివయ్య ప్రజలను కోరారు.

మొండి బకాయిలపై కొరడా!

కరెంట్ , డ్రైనేజీ కొళాయి కనెక్షన్లూ కట్

కార్పొరేషన్ రెవిన్యూ అధికారుల కన్నెర్ర



విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థకు పన్ను బకాయిలు కోట్లలో పేరుకుపోయి ఉన్నాయి. పన్నుల వసూలు పై స్పెషల్ డ్రైవ్ లు పెట్టినా ఫలితం ఉండడం లేదు. ఒకవైపు కార్పొరేషన్ కమిషనర్ ఇటీవల పన్నుబకాయిలు చెల్లించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఎవరు స్పందించలేదు. కోట్లలో పేరుకుపోతున్న పన్ను బకాయిలు ఎలాగైనా వసూలు చేయాలని కార్పొరేషన్ కమిషనర్ నగరపాలక సంస్థ రెవెన్యూ అధికారులకు హుకుం జారీ చేశారు. నెల్లూరు కార్పొరేషన్ రెవిన్యూ యంత్రాంగం నిద్రమత్తు వీడి రంగంలోకి దిగింది. తొలి దశలో వాణిజ్య భవనాల మొండి బకాయిలను వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. లక్ష రూపాయల పైన పన్ను బకాయి ఉన్న వాణిజ్య భవనాలను గుర్తించి వారికి తొలుత నోటీసులు జారీ చేశారు. మొండి బకాయి దారులు స్పందించకపోవడంతో శనివారం వారందరికీ 'ప్రత్యేక చికిత్స' చేశారు. నగరంలోని సుబేదారు పేట, నవాబుపేట, పొగతోట, మైపాడు గేటు తదితర ప్రాంతాల్లో ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మొండి బకాయి దారుల వాణిజ్య భవనాలకు కరెంట్ కనెక్షన్లు తొలగించారు. కొన్ని భవనాలకు తాగునీరు సరఫరా నిలిపివేశారు. మరి కొన్నింటికి డ్రైనేజీ కనెక్షన్ తొలగించారు. ఇలా చేసిన ప్రత్యేక చికిత్సలు సత్ఫలితాలు ఇచ్చాయి. కొంతమంది అప్పటికప్పుడు పన్ను బకాయిలను చెల్లించేశారు. మరి కొంతమంది కొంత గడువు అడిగారు.

అక్రమాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : గత ప్రభుత్వంలో నియోజక వర్గంలోని పంచాయితీల్లో జరిగిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ గారిని కలెక్టర్ కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు.. కందుకూరు నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో కొన్ని పంచాయతీలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యంగా వైసీపీ సర్పంచులు ఉన్న కొన్ని పంచాయతీలో శానిటేషన్ చేయకుండా, వీధిలైట్లు మరియు రోడ్లు వేయకుండా అధికారులు అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నాయకులు దుర్వినియోగానికి పాల్పడ్డారని, పంచాయతీలో పనులు చేయకుండా ఎం బుక్స్ రికార్డ్స్ చేయించుకుని బిల్లులు విత్ డ్రా చేయించుకుని పంచాయతీ నిధులు దారి మళ్ళించారని ఫిర్యాదు చేశారు.. గత ప్రభుత్వంలో జరిగిన పంచాయతీ పనులపై సమగ్ర విచారణ జరిపి నిధులను దారి మళ్లించిన అధికారులను, గత ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీ నాయకుల పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎమ్మెల్యే కోరారు.

బెల్ట్ షాప్ వద్దన్నందుకు దాడి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఇళ్ళ మధ్యలో బెల్ట్ షాప్ వద్దు అన్నందుకు దారికాచి అడ్డుకొని దాడి చేసిన సంఘటన ఆదివారం ఇనమడుగు సెంటర్ లో జరిగింది. వేగూరు వసంతపురం గ్రామంలో శనివారం రాత్రి మద్యం బెల్ట్ షాప్ నిర్వాహకులు నరసింహులు ఈశ్వర్ నారాయణ లు వారిపట్ల దురుసుగాప్రవర్తించినారు .దానిని మనసులో పెట్టుకొని మాపైనే పోలీసులకు చెబుతావా అని వసంతపురం గ్రామానికి చెందిన వెంకటరమణయ్య ను ఇనమడుగు సెంటర్లో కరతో తలపై కొట్టాడు . తీవ్రంగా గాయపరిచారు. దీంతో చికిత్త కోసం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. పోలీసులకు తెలియడంతో ఇరుపక్షాలపైన కేసు నమోదు చేసినట్లు పోలీస్ లు తెలిపారు.

పోలీసులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు డీస్పీ ఏ ఆర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు వ్యాసరచన పోటీలు నిర్వహ చ్చారుపోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జిల్లా వ్యాప్తంగా నిర్వహణ.పోలీసు ఉద్యోగులకు "పర్యావరణ పరిరక్షణలో పోలీసుల సవాళ్ళు"అనే అంశంపై వ్యాస రచనపోటీలను నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో పాల్గొన్న వారిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీస్పీ వెంకటేశ్వర రావు, ఎస్బి-2 శ్రీ బి. శ్రీనివాస రెడ్డి, ఆర్ ఐ అడ్మిన్ హరిబాబు, ఆర్ ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:కోవూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం కార్యకర్త నిక్కుదల నాగేశ్వరరావు బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. వైద్యం అందించాలంటే 25 లక్షలు అవసరమవుతోందని డాక్టర్లు చెప్పారు. అసలే పేద కుటుంబం. దిక్కు తోచని పరిస్థితులలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని ఆశ్రయించారు నాగేశ్వర రావు కుటుంబ సభ్యులు. బాధితుల సమస్యను సావధానంగా విన్న ప్రశాంతిరెడ్డి విషయాన్ని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. తమ వంతు సహాయంగా వేమిరెడ్డి దంపతులు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. వైద్య అవసరాల కోసం ఆ డబ్బులు సరిపోవని చెన్నైలోని అపోలో డాక్టర్లు తెలిపారు. మానవతా ధృక్పదంతో స్పందించిన వేమిరెడ్డి దంపతులు టిడిపి కార్యకర్త అనారోగ్య విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సీఎం చంద్రబాబును ఒప్పించి 8 లక్షల రూపాయలకు లెటర్ ఆఫ్ క్రెడిట్ అప్రూవల్ సాధించారు. తన భర్త అనారోగ్య సమస్య పై మానవతా దృక్పథంతో స్పందించి చెన్నై అపోలో హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తున్న వేమిరెడ్డి దంపతులకు టిడిపి కార్యకర్త నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పది పరీక్షలకు తొలి అడుగు పడింది -నేటి నుంచి ఫీజు చెల్లింపు

విశాలాంధ్ర - కొండాపురం : విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు అత్యంత కీలకమైనవి. ఈ పరీక్షలలో సాధించే మార్కులపైనే విద్యార్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఇష్టమైన గ్రూపులో చేరాలన్నా, ప్రతిష్టాత్మక ట్రిపుల్ఐటి కళాశాలల్లో చదవాలన్నా పదిలో సాధించే మార్కులే గీటురాయి. పదో తరగతి పరీక్షల ప్రక్రియలో మొదటి అంకానికి తెరలేచింది. 2025 మార్చిలో జరిగే పరీక్షలకు ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 28 నుంచి నవంబర్ 11లోగా ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించవచ్చు. రూ. 50 అపరాధ రుసుంతో నవంబర్ 12 నుంచి 18 వరకు చెల్లించవచ్చు. నవంబర్ 19 నుంచి 25 వరకు రూ. 200 అపరాధ రుసుముతో చెల్లించే అవకాశం ఉంది. నవంబర్ 26 నుంచి 30 వరకు రూ.500 అపరాధ రుసుముతో ఫీజు చెల్లించే వీలుంది. ఫీజు రెగ్యులర్ విద్యార్థులకు ఫీజు అన్ని సబ్జెక్టులకు కలిపి రూ. 125. ఫెయిల్ అయిన అభ్యర్థులు మూడు అంతకన్నా తక్కువ సబ్జెక్టులకు రూ.110, మూడు కన్నా ఎక్కువ సబ్జెక్టులకు రూ.125 చెల్లించాల్సి ఉంటుంది. తక్కువ వయసు కలిగి వయసు మినహాయింపు కోరే విద్యార్థులు ఫీజుగా రూ.300చెల్లించాలి. పరీక్ష ఫీజు ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలి.

శ్రీ మాత పరమేశ్వరి ఆలయ నిర్మాణ భూమిపూజ

విశాలాంధ్ర-ముత్తుకూరు: శ్రీ మాత పరమేశ్వరి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్య క్రమం ఆదివారం మండల కేంద్రంలోని అరుంధతియవాడలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి గతంలో పలుమార్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మించేందుకు పలుమార్లు ప్రయత్నాలు చేసినా ఫలించలేదని వారు తెలిపారు. దీంతో తమ గ్రామంలోని యువత ముందుకు వచ్చి దాతల సహకారంతో ఆలయ నిర్మించే కొనేందుకు పూనుకోవడం జరిగిందని వారు తెలిపారు. దీంతో యువత ఆలోచనకు గ్రామస్తుల సహకారం అందించడంతో ఆదివారం ఘనంగా భూమి పూజ నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు దర్శి గుంటచంద్రమోహన్, దర్శిగుంట శ్రీనివాసులు, దర్శి గుంట సంజీవయ్యలు తెలిపారు. అలాగే ఆలయ పూజ కార్యక్రమాలు నిర్వహించేందుకు కాకు సుకుమార్. ను ఎంపిక చేసుకోవడం జరిగిందని వారు తెలిపారు. భూమి పూజ ను డప్పుల వాయిద్యాలతో, కొమ్ము వాయిద్యాలతో నిర్వహించారు.

మై భారత్ మొదటి వార్షికోత్సవం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: భారత ప్రభుత్వము యువజన వ్యవహారాలు క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర . ఎన్ఎస్ఎస్ కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో దివాలి విత్ మై భరత్ కార్యక్రమాలను ఈనెల28నుండి 30వరకు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా 28వ తేదీ ట్రాఫిక్ నియంత్రణ మీద విఆర్సి సెంటర్‌లో అవగాహన కల్పిస్తారు. 29వ తేదీ కూరగాయల మార్కెట్ శుభ్రం, 30వ తేదీ సర్వజన ఆసుపత్రి శుభ్రపరుస్తారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్ విద్యార్థులు యువజన సంఘాల సభ్యులు స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొన్నారు. ఆసక్తి కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం యువతలో సేవాభావాన్ని పెంచడం దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయటమేనని జిల్లా యువజన అధికారి ఏ.మహేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ముమ్మరంగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పర్యటన

విశాలాంధ్ర -కావలి : కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణానికి చెందిన ఓలేటి వెంకట శ్రీనివాస్ కుమార్ - వెంకట ఉషారాణి దంపతుల కుమారుడు హయాన్స్ జన్మదిన వేడుకలు కావలి పట్టణంలోని లేక్వ్యూ హొటల్ లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన జిర్రా కొండారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమం కావలి పట్టణంలోని ముసునూరులో జరిగింది. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యనారాయణ స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బదుగు వెంకయ్య -కల్పన దంపతుల కుమారుడు జాలారావు వివాహం శనివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి హాజరు కాలేకపోయినా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం చలంచర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీ టెంకాయ చెట్ల పాలెం గ్రామానికి చెందిన ప్రళయకావేరి రాములు - గోవిందమ్మ దంపతుల కుమారుడు శ్రీను వివాహం కావలి పట్టణంలోని గొట్టిపాటి చిన సుబ్బానాయుడు కళ్యాణమండపంలో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి మండలం చలంచర్ల పంచాయతీ పెద్దవరం గ్రామంలోని గిరిజన కాలనీలో అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం కావలి శాసనసభ్యులుకావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో కలిసి విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకి గుడి కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ ప్రతిష్ట మహెూత్సవంలో ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

గొల్లపాలెంలో చైల్డ్, ఒక వృద్ధాప్య ఆశ్రమం ఏర్పాటు

విశాలాంధ్ర- బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీహరి అధ్యక్షతన శనివారం ఆ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారి గ్రామ స్థాయిలో పని చేస్తున్న సచివాలయం సిబ్బంది ,పంచాయితి కార్యదర్శులు, గ్రామ రెవిన్యూ అధికారులను ఉద్దేశించి ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ, నార్త్ ఆములూరు గొల్లపాలెం లో చైల్డ్.ఆశ్రమం ఒక ఉదాత్త ఆశయం తో ఏర్పాటు చేసానని, అనాదలైన పిల్లలు, రైల్వే ప్లాట్ ఫారం మీద ఉన్న పిల్లలను తీసుకుని వచ్చి గత 30 సంవత్సరాలుగా విద్య నేర్పించి వారిని ప్రయోజకులను చేయడం జరిగిందన్నారు. పాజిటివ్ దృక్పథంతో పని చేస్తేఎలాంటి పనైనా సులువుగా అయిపోతుందన్నారు. నేను కూడా పాజిటివ్ దృక్పథంతో పనిచేస్తున్నందున వందలాది మంది అనాడలైన పిల్లలు చక్కటి చదువులు చదివి పోటీపరీక్షలలో ఎన్నికై జీవితంలోస్థిరపడ్డారు అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల గా ఎంపిక కావడం భగవంతుని ఆజ్ఞ గా భావించి పేదలకు అండగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అనంతరం తహశీల్దారు వెంకటేశ్వర్లు ఎంపీడీవో శ్రీహరి ఈ ఓ పీ ఆర్ఆర్ డి లు రామచంద్ర శరత్ ని సన్మానించారు.

అన్ని రహదారులు వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ వైపుకే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు సమీపంలో ఓవిరోడ్డులోని మాల్యాద్రి కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ లో దీపావళి టపాకాయలను కొనుగోలు చేయడానికి కందుకూరు పట్టణ ప్రజలే కాకుండా పరిసర ప్రాంత ప్రజలు కూడా భారీ సంఖ్యలో విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ బాధ్యులు తానికొండ ప్రవీణ్ మాట్లాడుతూ తాము విక్రయించే మతాబులు ఇతర టపాకాయలు అత్యంత నాణ్యత కలిగి ఉండడంతో పాటు సరసమైన ధరలకు విక్రయించడం జరుగుతుందన్నారు వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు నాణ్యతలో రాజీ పడటం జరగలేదనీ తానికొండ ప్రవీణ్ తెలిపారు.

వృద్ధులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

విశాలాంధ్ర- కావలి : కావలి పట్టణానికి చెందిన డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కావలి వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరు మీద 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే 10కేజీలు బియ్యం, వంటింటి సరుకులు అందజేయటం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ అల్లం శ్రీనివాసులు, విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి,సేవాసమితి సభ్యులు నల్లూరు రామకృష్ణ ,సతీష్ సింగ్, రంగనాయకులు,బాషా పాల్గొన్నారు.

జయ భారత్ హాస్పిటల్‌కు రూ.58000 విరాళం

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : భగవాన్ మహావీర్ జైన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి జేపీ జైన్, సభ్యులు మిశ్రమల్ జైన్ జయ భారత్ హాస్పిటల్ డెలివరీ రూమ్ కు కావలచిన టేబుల్, ఓటీ లైట్స్ కొరకు రూ.58000 విరాళం గా చెక్ ను హాస్పిటల్ డిప్యూటీ మేనేజర్ లు వెంకటేష్, కృష్ణారెడ్డి లకు అందచేశారు. జేపీ జైన్ మాట్లాడుతూ జయ భారత్ హాస్పిటల్ కు ఆవసరమైనప్పుడు మావంతు సహాయం చేస్తున్నామని తెలిపారు. డిప్యూటీ మేనేజర్ లు దాతలకు ధన్యవాదములు తెలిపారు.

ఈవీఎంల మిస్టేక్ వల్లే వైసిపి ఓడిపోయిందన్న ఆరోపణలు.!

విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం: గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఈవీఎంల మిస్టేక్ వల్లే వైసీపీ ప్రభుత్వం ఓడిపోయింది అన్నట్లు రాజకీయ విశ్లేషకులు ఈరోజు కూడా భావిస్తున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్తశుద్ధి ఉంటే ఈవీఎంల విషయం చేదించాల్సి ఉందని పలువురు ఆరోపిస్తున్నారు గతంలో రాష్ట్రంలో ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చాలావరకు అప్పులు చేసినా సరే పేదల పెన్నిధిగా ఆయన నిలిచి పేదలకు పలు సంక్షేమ పథకాలు అందించి న్యాయం చేసినట్లు కూడా చెప్పకనే చెప్పవచ్చును ఇదిలా ఉంటే సీఎం నారా చంద్రబాబు నాయుడు పరిపాలన విషయంలో దిట్ట అని చెప్తున్నారు కొందరు కూటమి ప్రభుత్వం ఏర్పడే నాలుగు నెలలకు వస్తున్న ఒక్క పథకాన్ని కూడామరింత అమలు చేసిన దాఖలు లేవని ప్రజలు లబోదిబోమని అల్లాడుతున్నారు దీనికి సమాధానం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. భారతదేశ ఆంధ్ర రాష్ట్రంలో ప్రత్యేకించి ఒక న్యాయ వ్యవస్థ మాత్రం తన పని తాను చేసుకొని పోతూ నీతి నిజాయితీతో వ్యవహరిస్తుందన్న చర్చి కూడా నడుస్తుంది వేలకి వేలు లక్షల లక్షలు జూనియర్ మరియు సీనియార్టీని బట్టి జీతాలు డ్రా చేస్తున్న పబ్లిక్ సర్వెంట్లో(ప్రజా సేవకులు) అనబడేవారు పేద మధ్యతరగతి వారికి ఏ విధంగా సేవలు అందిస్తున్నారు అనేదానిమీద కూడా ప్రశ్నార్థకంగా మారింది మీరు నెలల జీతం డ్రా చేసేది ప్రజల సొమ్మేనని వీరికి అర్థం కావడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. పేదరికంలో ఉండి ఎంతోమంది కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి కొలువుల్లో ఉన్నారు వారికి పేద ప్రజల కష్టాలు తెలియవా అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ అధికారులు చాలా శాతం ఉంది మేమే డిక్టేటర్లము అన్న చందంగా వ్యవహరిస్తూ వారి ఆత్మను చంపేసుకుని అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తూ పేదవారిని విస్మరిస్తున్న సందర్భాన్ని కూడా మనం ప్రస్తావించుకోవచ్చు పేదవాడు మధ్యతరగతి ప్రజలు ఓట్లు వేయకపోతే ఈ ప్రజాస్వామ్య వ్యవస్థ నిలబడుతుందా అని మేధావులు చర్చించుకుంటూ ఉన్నారు ప్రభుత్వాలను ఏర్పాటు చేసి తమకు మంచి పరిపాలన అందిస్తారని గంపెడు ఆశతో ఓట్లు వేసిన పేద మధ్యరకం వారు ఈ ప్రభుత్వంలో కనీసం న్యాయాన్ని కోరుకుంటూ ఉండగా అందుకు వ్యతిరేకంగా గాల్లో దీపం ఉన్నట్లుగా ఈ ప్రభుత్వ పరిపాలన నడుస్తుంది చర్చించుకుంటూ ఉన్నారు నిరాశ నిస్పృహలకు గురవుతున్నారు అన్న విమర్శలు కూడా వినవస్తున్నాయి అయితే ఎన్నికల సమయంలో రాజ్యాంగ నిబంధనకు వ్యతిరేకంగా కొన్ని పార్టీల వారు ఓటర్లను మభ్యపెట్టి ప్రలోభాలకు లోన్ చేసి ఆశపెట్టి ఓట్లు వేయించుకొని వారిని విస్మరించి ఇబ్బందులు పెడుతున్న దాఖలాలు కూడా ఎన్నో ఉన్నాయని చర్చి జరుగుతుంది ఈ కూటమి ప్రభుత్వం వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలు తమ బాధను చెప్పకనే చెబుతున్నట్లు తెలుస్తోంది ఎంతోమంది మహనీయులు భారతదేశానికి స్వాతంత్రం కోసం ఎన్నో ఇబ్బందులు పడి ప్రాణాలు త్యాగాలు చేసి బ్రిటిష్ వారి నుంచి కాపాడి చివరికి వారిని తరిమేసి భారతదేశంలో తెలుగు వారి పరిపాలనకు నాంది పలికిన విషయాన్ని కూడా మనం ప్రస్తావన చేసుకోవచ్చు నల్లవారు నల్ల వారికే శత్రువులు అన్నట్టుగా భారతదేశం, రాష్ట్రాలు ఉన్నాయంటే మీరు నమ్ముతారాఖచ్చితంగా నమ్మాల్సిందే అని పలువురు చెప్పగానే చెప్తున్నారు కొంతమంది ఏమంటున్నారో తెలుసా ఈ నల్ల భారతీయుల కంటే బ్రిటిష్ వారి పరిపాలనలో న్యాయం ఉందని కూడా చెప్పుకొస్తున్నారు వాళ్లు పని చేయకపోతే కొరడాలతో కొట్టే వాళ్ళని తెలుస్తోంది ప్రస్తుతం ఇప్పుడు భారతీయులు నల్లవారిని మోసం చేస్తూ కేవలం ఎన్నికలకు వెళ్లి ఓట్లు సంపాదించి గెలుపొంది ప్రజలను గాలికి వదిలేస్తున్నారు అన్న విమర్శలు కూడా వస్తున్నాయి ఎందుకంటే వారు పని విషయంలో భారతీయులను బానిసలుగా చేసుకొని దండనం ద్వారా పని చేపించే వారని కూడా చరిత్ర ద్వారా ఎన్నో పుస్తకాల ద్వారా తెలుస్తోంది.

వృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత మనదే - డాక్టర్ సి.ప్రేమ్ దీప్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ కవితల కుమారుడు మాస్టర్ తేజాన్ష్ రెండవ పుట్టినరోజు సందర్భంగా సంతపేటలోని పాత మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ సి.ప్రేమ్ దీప్ మాట్లాడుతూ వృద్ధులకు సహాయ, సహకారాలు ఆత్మీయత, ప్రేమ, మమత, మమకారం బాధ్యతతో అందించాలన్నారు. వృద్ధులను మనం ఎందుకు పనికిరాని వారుగా గుర్తించరాదని వారిని ఒక ఆస్తిగా జాతీయ సంపదగా గుర్తించాలని ఆయన కోరారు. గత తరానికి వారసులుగా, నేటితరానికి మార్గ దర్శకులుగా, రేపటి తరానికి స్ఫూర్తిగా వారిని ఆదరించాలన్నారు. వసుదైక కుటుంబం నుండి ఒంటరి కుటుంబం రావడంతో కుటుంబాలలోని వృద్ధులను వృద్ధాశ్రమాల్లో చేర్చడం బాధాకరమన్నారు. కుటుంబంలో వృద్ధులు లేకపోవడం వల్ల చిన్నారులకు నైతిక విలువలు కుటుంబ వ్యవస్థ గురించి చెప్పేవారు కరువయ్యారన్నారు. అందువల్లనే మనదేశంలో అమానుషాలు, అక్రమాలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులకు తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు మంచి చెడు బోధించేవారు. ప్రస్తుతం అది కనబడటం లేదన్నారు. చిన్నారులలో సమాజం పట్ల అవగాహన లేక పక్కదారి పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కుటుంబంలో జరిగే వివిధ కార్యాలు వృద్ధాశ్రమాలలోనిర్వహించుకుంటే ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రభుత్వంతోపాటు ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించడం ఒక బాధ్యతగా స్వీకరించాలని ఆయన కోరారు. పెద్దవారిని గౌరవిస్తే మన ఇంట్లోని చిన్నవారు మనని గౌరవిస్తారన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పీ.హెచ్.పీ జిల్లా గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, నారాయణ డెంటల్ కాలేజీ హెచ్ఓడి డాక్టర్ నటరాజన్ కన్నన్, పి.హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండశ్రీనివాసులు,నంద్యాలమాలిని,ఉప్పలపాటి రామదాసు, ఆశ్రమ నిర్వాహకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ ముందర పొట్టమ్మ తల్లి తిరునాళ్లు

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి మండలం అన్నగారిపాలెం పంచాయతీలో కొలువుతీరిన అమ్మల కన్న అమ్మ శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి తిరునాళ్లు శనివారం నుంచి అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ నిర్వాహకులు శాస్త్రక్తంగా ప్రారంభించారు. శుక్రవారం అమ్మవారికి పుట్టింటి వారైనా తాళ్లపాలెం సామంతుల సుబ్బారెడ్డి వంశస్థులు అమ్మవారికి పసుపు కుంకుమలు అందజేశారు. మెట్టినింటి వారైనా ఒట్టూరు గ్రామం నుండి శనివారం అమ్మవారికి పసుపు కుంకుమలు అందజేసి నైవేద్యం సమర్పించారు. అమ్మవారి తిరునాల్లో 2వ రోజు ఉదయం ఉత్సవ విగ్రహాలకు విశేష అభిషేకాలు మహా ప్రత్యంగిరా హెూమము, సర్వ గ్రామ దేవతలు హోమాలు సుదర్శన, నవగ్రహ, దుర్గాసూక్త హెూమాలు, కుంకుమార్చన జరిగాయి. సాయంత్రం లక్ష్మీ గణపతి, రుద్ర దశ మహా విద్య మానసాదేవి, రాజా శ్యామలాదేవి హోమాలు, అమ్మవారికి ఉయ్యాల సేవ, ఆలయ ప్రదక్షణగా ఉత్సవం జరిగింది.పూజారులు హోమాలు చేసి ముందర పొట్టెమ్మ తల్లికి గంగమ్మ తల్లికి నైవేద్యాలు సమర్పించారు. ఐదు సంవత్సరాల కొకసారి తిరునాళ్ళు జరగడంతో చుట్టుపక్కల ఉన్న 18 గ్రామాల ప్రజలు అమ్మవారి దర్శనానికి తరలివచ్చారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కావలి ప్రాంతానికి చెందిన ప్రముఖ రియల్టర్ జినిగిళ్ళ మహేంద్ర యాదవ్ దాతృత్వంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. మూడు రోజులు పాటు జరిగే అమ్మవారి తిరునాళ్లకు నియమ నిబంధనలతో భక్తిశ్రద్ధలతో వేలాదిమంది భక్తులు తరలి వచ్చి అమ్మవారి కృపకు పాత్రులై ముందర పొట్టమ్మ తిరుణాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

వివాహ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు పట్టణానికి చెందిన గుత్తా మాల్యాద్రి కుమార్తె వివాహం అలా వారి కళ్యాణ మండపంలో జరగగా హాజరై నూతన వధూవరులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆశీర్వదించారు. కందుకూరు మండలం కొండముడుసిపాలెం గ్రామానికి చెందిన కొండూరి వెంకటనరసింహం కుమారుడు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వీరి వెంట నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు

విశాలాంధ్ర-కావలి రూరల్ : కావలి వ్యవసాయ శాఖ కార్యాలయంలో శనివారం జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సి.మారుతీ దేవి ఆధ్వర్యంలో కావలి డివిజన్ పరిధిలోని రైతు సేవ కేంద్రాలు సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం కావలి మండలం కొత్తపల్లి గ్రామంలో పకృతి వ్యవసాయాన్ని నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవి, కెవికె శాస్త్రవేత్త డాక్టర్ కె కిరణ్ కుమార్ రెడ్డి కావలి వ్యవసాయ సంచలకులు చల్ల నాగరాజు, పకృతి వ్యవసాయం అడిషనల్ డి వి ఎం మునిరత్నం లు పరిశీలించారు. గ్రామానికి చెందిన మాల్యాద్రి అనే రైతు తన 8 ఎకరాల పొలంలో 30 రకాల వరి వంగడాలతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయంలో సస్య రక్షణ చర్యలు ఎలా చేస్తున్నారు. వాటి వల్ల పంటలకు ఎలాంటి ఉపయోగం ఉందనేది సిబ్బందికి చూపించడానికి ఆ రైతు పొలంలోకి వెళ్లి ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంలో ఆ రైతు పాటిస్తున్న సస్యరక్షణ చర్యలు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వి.ఓ.ఏలు, విహెచ్ఏలు, వియన్ఏలు పాల్గొన్నారు.

నవంబర్ 3న ఎమ్మార్పిస్ అధినేత మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటన

విశాలాంధ్ర- కావలి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం కావలి పట్టణంలోని అరుంధతివాడలో నియోజకవర్గ అత్యవసర సమావేశాన్ని ఎంఎస్పీ కావలి నియోజకవర్గ అధ్యక్షులు అక్కిలగుంట ఏసు మాదిగ అద్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భగా ఎంఎస్పీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగలు మాట్లాడుతూ ఈదేశ అత్యుత్తమ న్యాయస్థానంలో సుప్రీకోర్టు ఎస్సి వర్గీకరణపై ఇచ్చిన తీర్పు అమలు విషయంలో రాష్టాలకి బాధ్యత అప్పగించిన ధర్మశానం,అమలు చేయుటకై ఆ దిశగా అడుగులు వేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటనలో భాగంగా నవంబర్ మూడో తేదీ నెల్లూరు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఈ పర్యటన జయప్రదం చేయాలని, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ,ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని చేసిన తరువాతనే ఉద్యోగుల భర్తీ ప్రక్రియ చేపట్టాలన్నారు. అధే విధంగా మాదిగల ఆరాధ్య దైవం మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకై అలుపెరగని పోరాటం చేసి అత్యుత్తమ న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో గెలుపొంది, మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని ఫలాలు పొందే విధంగా చేసిన ఆయన పోరాటమే ఈ వర్గీకరణ అని ఆయన కొనియాడారు. ఉదయగిరి నియోజకవర్గం నుండి ప్రతి మండలం నుండి పెద్ద సంఖ్యలో విచ్చేసి,భారీ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకులు వేగూర వెంకటేశ్వర్లు మాదిగ,ఎంఎస్పీ జిల్లా మహిళా గేరా జానకి మాల,సిద్దారపు పెంచలయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు కత్తి శివయ్య మాదిగ,చేవూరి వరప్రసాద్ మాదిగ, దర్శిగుంట కోటయ్య మాదిగ,మంద మహేష్ మాదిగ,రావినూతల అనీల్ మాదిగ, అక్కిలగుంట సామ్యేల్ మాదిగ,మన్నేపల్లి రమేష్,చేవూరి మాల్యాధ్రి, చేవూరి వంశీ,గద్దె శశి కుమార్, చేవూరి వంశీ,మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

మోటారు బైకు నుండి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయితీ రామాపురం సమీపంలోఆదివారం కావలి మండలం మాతినవారిపాళానికిచెందిన సోము (25) మోటారు బైకు పై వేగంగా వెళుతూ రోడ్డుపై జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు స్థానిక గ్రామస్తులు వెంటనే అతనిని పైకి లేపి అతని జేబులోని ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో పాటు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ప్రథమ చికిత్స అనంతరం అతనిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.

బాలికల హాస్టల్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన లోక్ అదాలత్ చైర్మన్ ఎం శోభ

విశాలాంధ్ర-కావలి: హైకోర్టు వారి ఆదేశాల మేరకు సీనియర్ సివిల్ జడ్జి పరిధిలోని బోగోలులో వున్న డా.బి.ఆర్అంబేద్కర్ యస్.సి గురుకుల బాలికల హాస్టల్, కావలిలో వున్న యస్.టి హాస్టల్‌ను ఆదివారం లోక్ అదాలత్ చైర్మన్ యం.శోభ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా హాస్టల్‌లోని బాలికలకు అందిస్తున్న, ఆహార పదార్థాలు శానిటేషన్, మంచి నీటి సరఫరా, మెడికల్ కేర్, విద్యా బోధన తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అద్యయనం చేశారు.అనంతరం అక్కడ ఉన్న టీచర్లకు బాలికలకు నాణ్యమైన ఆహారంను, విద్యను అందించాలని సూచించారు. బాలికలు బాగా చదువుకుని క్రమశిక్షణ కలిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ మరియు న్యాయ వాది ఇసకల సాయి ప్రసాద్, ప్రిన్సిపల్ పద్మావతి లోక్ అదాలత్ సిబ్బంది కలిసి పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేసిన డాక్టర్ కర్నాటి దంపతులు

విశాలాంధ్ర- కావలి: కావలి పట్టణం ఏరియా హాస్పిటల్ నోడల్ ఆఫీసర్, కర్నాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వైద్యులు డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి.నాగభార్గవి దంపతుల కుమార్తె చిన్నారి కర్నాటి.అనూరాధ వాసుకి రెండవ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు సంయుక్త సేవా సంస్థ ద్వారా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ కర్నాటి రోహిత్ - డాక్టర్ కర్నాటి నాగభార్గవి దంపతులు,వారి కుటుంబ సభ్యులు మరియు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ కర్నాటి రోహిత్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం సంయుక్త సేవా సంస్థ సభ్యులుగా చేరి పేదలకు సేవలు అందిస్తూ ఉన్నామని తెలిపారు. అలాగే వాళ్ళ ఇంట్లో జరిగే ప్రతి శుభకార్యాన్ని పురస్కరించుకుని సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు సేవలందిస్తూ ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం తన కుమార్తె కర్నాటి అనురాధ వాసుకి రెండవ జన్మదినాన్ని బుడంగుంట గిరిజన కాలనీలోని పేదల మధ్య జరుపుకోవడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.